ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 300 విధములగు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

3/6 కిక్కిరం

The Andhra Patrika, Madras, } Regd No. 1118, Vol, 34 No. 112 SATURDAY 9th AUGUST 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"యెకో" బ్యాటరీ రేడియోలు
బ్యాటరీలతో సహా రెడీగా వున్నవి
మరియు "యెకో" కరెంటు రేడియోలు
షేబిలు, సీలింగ్, ఫ్యాన్లు, మోటర్లు
దొరకును.
రావు అండ్ మూర్తి,
8-వ లైను, ఆరండల్‌పేట,
గుంటూరు.

దేశానికిదాస్యవిముక్తి: ముందుకర్తవ్యం

దారిద్ర్యనిర్మూలనజరుగకపోతేమన స్వాతంత్ర్యం వృధాయేనని మత్తయి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 7. "దీర్ఘకాలంగా మనలను బంధించిఉంచిన దారిద్ర్యబంధాలను ఛేదించుకొని బయటపడగలిగాము. కాని బ్రహ్మాండమైనఆర్థికసమస్యల కెన్నో మనం పరిష్కరించవలసిన ది. ఇంకా మనప్రజలు దుర్భరదారిద్ర్యంతో అలమటిస్తున్నారు. ఎలాగైనా యీదారిద్ర్యాన్ని నిర్మూలించాలి. దారిద్ర్యనిర్మూలనమేగాకుండా, మన సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతల్ని కూడా అంతమొందించాలి. మనంసాధించుకొన్న స్వాతంత్ర్యానికి వాస్తవికస్వరూపాన్ని కల్పించాలంటే, మనం యీప్రధానకర్తవ్యాన్ని నిర్వహించాలి. లేకపోతే మనకు యిప్పుడు ప్రాప్తమైన స్వాతంత్ర్యం నిష్ప్రయోజనంగా పరిణమిస్తుంది" అని భారతప్రభుత్వసభ్యుడుజాన్ మత్తయి నేటిరాత్రిఫిల్మ్‌రోటరీక్లబ్బులో ఉపన్యసిస్తూ దేశీయ ఆర్థిక పునర్నిర్మాణ ఆవశ్యకతను గురించి ఉద్ఘాటించాడు.

స్వాతంత్ర్యము: ముందు కర్తవ్యము నేను విషయంమీద మత్తై యీ ఉపన్యాసంచేశారు. 19 శతాబ్ది ప్రారంభం నుండి, యే దేశంలోనైనా పరిశ్రమాభివృద్ధి జాతీయోద్యమాల పురోభివృద్ధిని మీరు పరిశీలిస్తే, జాతీయోద్యమం ఆభివృద్ధి అవుతున్నకొలదీ, తన ఆభిప్రాయాలకు భిన్నంగా ఉన్నప్పటికి, ధనికుల ప్రోద్బలం, వారి సాధనసంపత్తి ప్రాపుగాతీసుకొని యీ ఉద్యమం రాపడాన్ని మీరు ప్రత్యక్షంగా చూడగలుగుతారు. తనకు స్వతఃయిష్టంలేకపోయినా ధనికుల ప్రాబల్యంమీదచేతీయోద్యమం ధారపడి ఉండటంగూడా మీరు గమనిస్తారు. ధనికులు తమ సాధనసంపత్తి, డబ్బును యీ రూపంగా పెట్టుబడిపెట్టుకోవడం గూడా సమంచితమే. ఎంతి జాతీయోద్యమంలో నిమగ్నమై ఉన్నప్పటికి, జాతీయకాంక్షలకుగూడా వాస్తవికంగా ఆర్థికావశ్యకతలు కొన్ని ఉంటాయి.

అలాగే భారతదేశంలో జాతీయోద్యమాలు ధనికుల ప్రాబల్యంపైన, వారి ఆర్థికసాధన సంపత్తిపైనా ఆధారపడి పైకి వచ్చాయి. ఇంకా గమనించవలసిందేమంటే: మా జాతీయోద్యమాన్ని మీరు నిర్మించుకోగలిగినప్పుడు చాలావరకు ధనికుల ప్రాపుపైన మీఉద్యమం విజయాన్ని కోపట్టినప్పుడు, మీపోరాటం చరమస్థాయికి మీరు చేరుకోగలిగినప్పుడు యిదిఒకవేళ కన్నా ఎక్కువగా మీరు ధనికుల ప్రాబల్యమునే యిరుపక్షికిలిలో బంధింపబడి ఉన్నట్లు మీరు గ్రహించగలుగుతారు. ఈనాడు భారతదేశంలో, మనం చేరుకొన్న ఘట్టమిదే. ఈనాడు మనం ఎదుర్కొంటున్నటువంటి, మనం నిర్వహించవలసినటువంటి కర్తవ్యం చాలా ప్రధానమైనదని నా అభిప్రాయం. మనకు సంప్రాప్తించిన స్వాతంత్ర్యం, వాస్తవికంగా స్వాతంత్ర్యమనిపించుకోవాలంటే, యిన్నాళ్ళుగా మనం సాగించిన పోరాటాన్ని మనం యిప్పుడు విరమించుకోగూడదు. ఇన్నాళ్ళుగా స్వాతంత్ర్య సముపార్జనకు సాగిన పోరాటాన్ని, యిప్పుడు ధనికుల ప్రాబల్య నివారణకు మరల్చాలి. వీరి యీనప పిడికిలిని పూర్తిగా విచ్ఛిన్నం చేయకపోయినా కొంతవరకైనా పడలించాలి. ఇది ఒక్కనాటితో మాగిసే పోరాటంగాదు. దీర్ఘకాలం ఆసేకయిడుమలతో సాగవలసిఉంటుంది. అయినప్పటికి విధిగాతీరాలని మన సర్వసాధన సంపత్తిని వినియోగించి యీ పోరాటాన్ని నిర్వహించడానికిసిద్ధంకావాలి. లేకపోతే

2 వ పేజీ చూడుడు

హైదరాబాదులో సంస్థాన కాంగ్రెస్ శాసనోల్లంఘనం

మధిరలో నిషేధాజ్ఞను ధిక్కరించి నందుకు కేశవరావుగారి అరెస్టు

రాజధానిలో రామానందతీర్థగారి ఉద్బోధ

నిజాం భారతసమాఖ్యలో చేరిపోవాలని ప్రజల నినాదాలు

తిరువూరు తాలూకా ప్రజలు నిజాంసరిహద్దులోకి పోపడానికి ఆటంకం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]



జమలాపురం కేశవరావు



రామానంద తీర్థ,

బెజవాడ, ఆగస్టు 8: నిజాం సంస్థానం భారత సమాఖ్యలో చేరాలని కోరుతూ, ఆ సంస్థానకాంగ్రెసు తలపెట్టిన సత్యాగ్రహోద్యమం నిన్ననే సంస్థానం అంతటా ఆరంభమైంది.

వరంగల్లుజిల్లా మధిరలో నిజాం సంస్థాన ఆంధ్ర కాంగ్రెసుఅధ్యక్షుడు సర్వశ్రీ జమలాపురం కేశవరావుగారు ఒహిరంగ సభలపై ఉన్న నిషేధాన్ని ధిక్కరించడంద్వారా సత్యాగ్రహం చేశారు. శ్రీ కేశవరావుగారు శ్రీ వి. వెంకటరాజుగారితో కలిసి త్రివర్ణ పతాకం చేతపుచ్చుకొని, నిన్న సాయంత్రం సరిగ్గా గం. 5-10 కి మధిరలో అడుగు పెట్టారు. పెద్దజనసమూహం చూకులో బహిరంగ సభ జరిపి 25 నిమిషాలసేపు ఉపన్యసించారు. దాదాపు 500 మంది సభకు వచ్చారు. ఇమ్మీగ్రేషన్ పోస్టువారూ, పోలీసు ఇన్‌స్పెక్టరూ రిజర్వు పోలీసు దళంతోవచ్చి కేశవరావు, వెంకట్రాజుగార్లను అరెస్టు చేశారు. తర్వాత సభకు వచ్చినవారిలో ఇద్దరిని కస్టడీలోకి తీసుకొన్నారు.

తెలంగాణాలో 150 ప్రదేశాలలో నిన్న సత్యాగ్రహం జరిగినట్లు తెలియవచ్చింది.

కేశవరావుగారి ఉపన్యాసం

శ్రీ కేశవరావుగారు సభలో ఇల్లా ఉపన్యసించారు: ప్రజలతో సంప్రదించకుండా స్వాతంత్ర్యం ప్రకటించేహక్కు నిజాం నవాబుగారికి లేదు. నిజాం సంస్థానం భారతసమాఖ్యలో చేరాలని సంస్థాన ప్రజలు ఏకకంఠంగా కోరుతున్నారు. సంస్థానం నలుమూలలూ భారత సమాఖ్యలోని రాష్ట్రాలలోచే పరిపృక్తమైవుంది. ఆందుకర్లు సంస్థానం భారతసమాఖ్యలో చేరకుండా నిలకలేదు. సంస్థానకాంగ్రెసు సంస్థాన ప్రజలందరికీ, ముస్లిములకూ, క్రైస్తవులకూడా ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది ముస్లింలీగు, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థలనుండిగాని మరేవిమర్శక సంస్థనుండిగాని మద్దతునుకోరి సంస్థానాన్ని విడిచిపోలేదు. నిజాం నవాబు ఆధిపత్యాన్ని సంస్థాన ప్రజలందరికీ బాధ్యతవహించే ప్రభుత్వంగా వా

[3 వ పేజీ చూడుడు]

హైదరాబాదుప్రజలఉద్యమం విజయవంతమగుగాక

ఆంధ్రప్రముఖులువెంకట్రాపు విశ్వనాథంగార్ల సందేశాలు

చెన్నపురి, ఆగస్టు 8: నిజాం సంస్థానం యూనియన్‌లో చేరేటట్లు, సంస్థానంలో బాధ్యతాయుత ప్రజాప్రభుత్వం స్థాపించేటట్లు చేయడానికి హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ ప్రారంభించిన ఉద్యమం విజయవంతం కాగలదని ఆశిస్తూ మద్రాసు రివెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు, రాష్ట్ర శాసనసభ సభ్యులు తెన్నేటి విశ్వనాథంగారూ హైదరాబాద్ ఆంధ్రులకు ప్రత్యేకం ఈ సందేశాలిచ్చారు.

నైజాంఆంధ్రుల ఉద్యమం విజయమగుగాక

మద్రాసు రివెన్యూమంత్రి సందేశం

మచిలీపట్నం, ఆగస్టు 8: శ్రీ కళా వెంకట్రావుగారు యీక్రింది సందేశాన్ని హైదరాబాదు సంస్థానప్రజలకు ఆంధ్రపత్రికద్వారా అందజేస్తున్నారు.

హైదరాబాదులోని రాజకీయ పరిస్థితులు విమర్శించికి రావటం చాలా శోచనీయమైన సంగతి. హైదరాబాదు సంస్థానమును చుట్టి 14 ఇండియాయూ సంబంధించిన జిల్లాలు ఉన్నవి. ఈ జిల్లాల్లో ప్రజలు ప్రజాస్వామికాన్ని ఆనుభవిస్తూ ఉంటే మధ్యన నిరంకుశ పరిపాలన కొనసాగించటం కష్టమైన విషయం. నిజాంగారు యీ పరిస్థితులను గ్రహించి ప్రజలకు పూర్ణహక్కులను యిచ్చి ఉండవలసింది. హైదరాబాదు ప్రజలు చాలమంది ఆంధ్రులు. వారు పరీక్షాసమయంలో యిది వరలో బ్రిటిషుఇండియాలో తమ సోదరాంధ్రులు పోరాడినరీతిని నిలచి దార్ఢ్యాన్ని

(3 వ పేజీ చూడుడు)

రీవాసంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు ప్రధాన సంస్కరణలు

శాసనసభ్యులు ఎన్నుకునేవ్యక్తికి ప్రధానిపదవి

కరాచీకి జనాబ్ జిన్నా ఆగమనం

ఢిల్లీభవనాన్ని దాల్టియాకు అప్పగింపు

కరాచీ, ఆగస్టు 7: పైస్రాయి ప్రత్యేక విమానంపై ప్రయాణంచేసి పాకిస్థాన్ గవర్నరుజనరలుగా నియమితులైన, ఎం. ఏ., జిన్నాగారు ఈసాయంత్రం గం 5-30 లకు ఈవూరు చేరుకున్నారు.

జనాబ్ జిన్నా ఆగమనానికి గౌరవసూచకంగా సింధుప్రభుత్వం ఈ రోజును రాష్ట్రీయసుతుల సెలవుదినంగా ప్రకటించింది.

ఆయన ఎప్పుకరచ్చేరీ తెలియనివ్వకుండా అతిరహస్యంగా ఉంచారు.

పాకిస్థాన్ జన్మోత్సవాలలోపం సింధుప్రభుత్వం 2 లక్షలరూపాయలు మంజూరు చేసింది. మరణశిక్షలు రద్దుచెయ్యాలనీ చాలామంది కృద్ధకైదీలను విడుదలచెయ్యాలనీ నిశ్చయించింది. కైదీలవిడుదల ఆగస్టు 15 ఉదయం జరుగుతుంది.

2,000 మంది బీదవారికి అన్నదానం చేస్తారు. కరాచీలైలలో దాదాపు వయ్యిమంది కైదీలకు మిఠాయి పంచిపెడ్తారు.

జనాబ్ జిన్నా ఢిల్లీలో బయలుదేరడంకూడా చాలా రహస్యంగానే ఉంచారు. ఆయనవెంట ఆయనసోదరి ఫాతిమాజిన్నా, ఆంతరంగిక కార్యదర్శి ఖుర్షీద్ వచ్చారు.

జనాబ్ జిన్నా ఢిల్లీలో చౌరంగజేబు రోడ్డులోఉన్న తన ఇంటిని నేటి రామకృష్ణదాల్మియాకు అమ్మివేసినట్లు తెలుస్తున్నది.

బీహారు కొత్త గవర్నరు

పాట్నా, ఆగస్టు 7: బీహార్ గవర్నరు కానున్న జయరామ్‌దాస్ దౌలత్‌రాం గారు ఢిల్లీనుండి ఆగస్టు 14 వ తేదీకి పాట్నా చేరుకుంటారు.

భవిష్యత్ స్వీకరణోత్సవం ఆగస్టు 15 ఉదయాన ప్రభుత్వ ప్రముఖుల సమక్షంలో జరుగుతుంది. ఆహూతులందరూ భారతీయ దుస్తులతోనే రావాలని సూచించారట.

రీవా, ఆగస్టు 7: "రీవాసంస్థానంలో, బికనీర్ ప్రభుత్వపద్ధతిలో బాధ్యతాయుత ప్రభుత్వాని కెలకల్పిస్తున్నాను" అని రీవామహారాజు తనదర్బారులో ఒక పథకాన్ని ప్రకటించాడు. దీని ఈ మధ్య ఢిల్లీలో సర్దార్ పటేల్ వైస్రాయిలతో చర్చించివచ్చారు. ఈపథకాన్ని అన్నిపక్షాలూ ఆంగీకరించినట్లు కూడా వీరు తెలియజేస్తున్నారు.

ప్రధాని ఎన్నికపద్ధతి

ఈపథకాన్ని ఆనుసరించి రెండుశాసనసభల నుపేక్షాపుచేస్తారు. కిందిసభలో ఏర్పడ్డానికి స్థానాలను ప్రత్యేకించరు, కాని పైసభలో మాత్రం ఘనస్థానాలను ఇలా కొందార్లకూ పవాయిదార్లకూ ప్రత్యేకిస్తారు. కిందిసభలో అధికసంఖ్యాబలం చేత ఆమోదింపబడ్డవ్యక్తి ప్రధానిఅవుతాడు. మిగిలిన మంత్రులను ప్రధాని సలహామీద నియమిస్తారు. వారేశాసనసభకైనా చెందివుండవచ్చును. ఈ మంత్రివర్గం చరిపాలనావిషయమై, మహారాజుకు సలహాలను ఇస్తూవుంటుంది. ప్రస్తుతంవున్న కాన్సిల్‌ను రద్దుచేసి బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడేదాకా, తాత్కాలికపు కాన్సిల్‌ను ఆన్నిపక్షాల ప్రాతినిధ్యంతో నియమిస్తారు. తాత్కాలిక ప్రధానిగా తాలూజమీందార్ యశ్వంతసింగు నియమించబడ్డారు.

ఇండియా పాకిస్థాన్‌ల సమైక్యత సంభవమని కృపలానీ విశ్వాసం

పాకిస్థాన్ ప్రజలు తమహక్కులకోసం పోరాడకమానరని ప్రకటన

దాదూ, ఆగస్టు 6: కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపాలనీ ఈరోజు ఇక్కడ ఒక బ్రహ్మాండమైన సభావేశంలో ఉపన్యసిస్తూ, ప్రకృతిసిద్ధంగానూ, సాంస్కృతిక, సంస్కృతి మూలంగానూ భారతదేశం ఒకదేశమని పునర్ఘటనచేశాడు. తన ప్రయాణములకు ఆటంకంగా, పాస్‌పోర్టు నిబంధనలు చేయబడితే, తాను తప్పక సత్యాగ్రహం చేస్తానని అన్నాడు. అల్ప సంఖ్యాకవర్గములు గొడవలతో జీవించాలి; ప్రభుత్వం కోరికతో గౌరవప్రదమైన సమాకారం చేస్తూవుండాలి. అల్పసంఖ్యాకవర్గం ఐకమత్యంతో వుండాలి. కేవల సంఖ్యాబలం నిరుపయోగం. మహారాష్ట్రీయులు కొద్దిమంది అయినా మొగల్ సామ్రాజ్యమును గడగడలాడించలేదా? అని ఆచార్య కృపాలనీ అన్నాడు. సింధులో కొందరు ముస్లిం ధనికనాయకులు, ముస్లిం ప్రజాస్వీకమును తెచ్చుగొట్టారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వీకం జాగృతమై, వారి పాపకు లక్షారకు బిరాడక మానదు. అప్పుడు ఈ రెండుదేశాలు పన్నిహితం కాగలవు. భారత యూనియన్‌లో జమీందారీలను రద్దుచేసి, పరిశ్రమలను జాతీయం చెయ్యటంతో, ఆవిధంగానే పాకిస్థాన్‌లో కూడా చెయ్యమని ప్రజలు కోరుతారు. చివరకు ఈవిధంగానే రెండుదేశాలు తిరిగి ఏక్యంకాగలవు అని ఆచార్య కృపాలనీ ఆభిప్రాయపడ్డాడు.

త్వరలో ఇండోచైనా సమస్యా పరిష్కారం?

సైగన్, ఆగస్టు 7: "ఇండోచైనాలో వలసవిధానం నశించింది. అది తిరిగి రాదు," అని ఫ్రెంచి హైకమీషనరు ఎమిల్‌బొల్లార్డ్ చేసిన ప్రకటనకు, వీట్‌నామ్‌వర్గాలవారు ఆహ్లాదించారు. కొద్ది రోజుల్లో వీట్‌నామ్‌ను గురించి ఒక కొత్త ప్రణాళిక వెలువడుతుందని అతడు ప్రకటించాడు. కాబట్టి ఈయుద్ధం ఆగిపోవచ్చుననే ఆశాభావం కలుగుతున్నది. పోరాటం వెంటనే ఆగిపోవాలని ఇరుపక్షాలు కోరుతున్నవి. కాని ఫ్రెంచివారే ముందుగా రాయబారాలకు దిగవలెనని వీట్‌నామీస్ నిశ్చయించారు.

గాజుపెట్టెలో తేనెపట్టు

శ్రీనగర్, ఆగస్టు 6: కాశ్మీర్ సంస్థాన జాతీయనాయకులలో ఒకరు మహాత్మాగాంధీకి ఆందమైన గాజుపెట్టెలో పట్టినపుంచిన తేనెపట్టును బహూకరించాడు. గాంధిజి సంతోషపూర్వకంగా దాన్ని స్వీకరించి, తనతో తీసుకొనివెళ్లారు. స్టేట్స్.

మహాత్మాగాంధీ

లాహోర్, ఆగస్టు 7: పాట్నాకు వెళ్లేముందు మహాత్మాగాంధీ ఇవ్వాళే లాహోర్ మీదుగా ప్రయాణంచేశాడు. పాట్నాలో వారు బకటే రెండురోజులుండి నవఖాలీకి వెళ్తారు.

అమెరికా మధ్యవర్తిత్వానికి ఇండోనీసియా రిపబ్లిక్ సమ్మతి

బటేవియా, ఆగస్టు 7: డచ్-ఇండోనీసియన్ వివాదములను తాను సుగ్రీవమధ్యవర్తిత్వం వహించి తన పలుకుబడిని ఉపయోగించి పరిష్కరిస్తానని అమెరికా చేసిన సూచనను ఇండోనీసియన్ రిపబ్లిక్ ఈరోజు ఆమోదించింది.

యుద్ధం విరమించండని భద్రతామండలి ఉభయ పక్షములకు ఆదేశంపంపి ఇప్పటికి వారంరోజులైంది. యుద్ధం విరమించమని ఉభయపక్షములు తమ తమ సైన్యములకు ఉత్తరువులు యిచ్చి ఇప్పటికి మూడు రోజులైంది.

అమెరికా సూచనను సంతోషంతో కృతజ్ఞతా పూర్వకంగా అమోదిస్తూ, ఇండోనీసియన్ సమస్యా శాశ్వత పరిష్కార మునకు విశ్వరాజ్యసమితి విచారణసంఘం నియమించేటట్లు ప్రోత్సహించవలసిందని ఇండోనీసియన్లు అర్థించారు. విశ్వరాజ్యసమితి విచారణసంఘంతోపాటు, తమ తరపు ప్రతినిధులను కూడా స్వయంగా పరిష్కరించుకొనుటకు అవకాశమివ్వమని ఇండోనీసియా రిపబ్లిక్ ఆహ్వానం పంపినసంగతి నిన్ననే ప్రచురింపబడింది.

విశ్వరాజ్యసమితి ఆస్ట్రేలియా సభ్యుడు పరిష్కారం జరుగవలెనని ఇండోనీసియన్లు చేసిన సూచనపట్ల డచ్‌వర్గాలు చాల విముఖంగా వున్నారు. ఆశోకరాజ్యం ప్రతినిధులతో వచ్చే మధ్యవర్తిసంఘం త్వరలో ఒక నిశ్చయానికి రానీ, వారిలో చాలమంది డచ్ వారంచే కొట్టివారుంటారనీ వీరు చెప్పుతున్నారు

భారీగా సంఘర్షణలు జరుగకుండా రెండు ఏండ్లనుండి జరుగుచున్న సంప్రదింపులు, మధ్యవర్తిత్వము విఫలమైపోయిన తర్వాత, శాశ్వత పరిష్కారం ఒక్క విశ్వరాజ్యసమితి మాత్రమే చేయగలదని బ్రిటన్, అమెరికా, నెదర్లాండులు అంగీకరిస్తునని తాము ఆశిస్తున్నట్లు చెపుతూ రిపబ్లికన్‌లు అమెరికా సూచనకు తమ అంగీకారం తెలియజేశారు.

భవిష్యత్తులో రిపబ్లికన్‌లకు సంబంధించిన సంప్రదింపులన్నిటిలోనూ అమెరికా తన పలుకుబడిని ఉపయోగించి మధ్యవర్తిత్వం వహించటానికి సిద్ధంగావుంటుందని బటేవియాలోని అమెరికన్ ప్రతినిధి వాల్టర్‌పుట్ తన ప్రభుత్వ ఆనుమతిపై, చేసిన లేటెస్ట్ ప్రసంగమును, రిపబ్లికన్ ప్రభుత్వం సంతోషంలో, కృతజ్ఞతాపూర్వకంగా విన్నది. విశ్వరాజ్యసమితి సూత్రముల ప్రకారం వ్యవహరిస్తూ భద్రతామండలి ఆదేశంపై యుద్ధవిరమణచేసిన రిపబ్లికన్ ప్రభుత్వం, ఆదేశంలో నుంచింపబడిన సంఘర్షణలను మధ్యవర్తిత్వంద్వారా విరామాన్ని శాశ్వతంగా పరిష్కారం చేసుకొనుటకు సిద్ధంగావున్నది. విశ్వరాజ్యసమితి ఆస్ట్రేలియాను ఒక అంతర్జాతీయ

(2 వ పేజీ చూడుడు)

భారత లక్ష్మీ బ్యాంకు లి॥

హెడ్ ఆఫీసు: మచిలీపట్నం.

బ్రాంచీలు:-కాకినాడ, గవర్నరుపేట (బెజవాడ), రామారావుపేట (కాకినాడ), బొబ్బిలి, బెజవాడ, నుడివాడ, గూడూరు, నరసాపురం, నూజీడు, రాజమండ్రి.

మద్రాసు 15-ఎ, ఆర్మీనియన్ వీధి,

చైర్మన్, బోర్డు ఆఫ్ డైరక్టర్సు:- రాజా ఆఫ్ బొబ్బిలి, K. C. I. E.,

సీజన్ డిపాజిట్లు

3 మొదలు 6 నెలల వాయిదాతో, 30-9-47 తేదికి మించకుండా
పాలకు 3% మొదలు 3½% వడ్డీతో అన్నిబ్రాంచీలలోను అంగీకరింపబడును.
వివరములు ఏబ్రాంచీలలోనైనను తెలిసికొనవచ్చును.

Telegram: "Santha" Factory: "Trichy"

"GENUINE RANGOON DIAMONDS"

ఒరిజినల్

శాంతావజ్రములు (రిజిస్టర్డు)



రాయల్ స్టార్ వజ్రములు

(రిజిస్టర్డు)

వి. పి. పి. ఆర్డర్లు వైంటనే గమనించి పంపబడును.

ప్రొప్రయిటరు— వి. పి. నరసింహ్మలునాయుడు,

మరుబు అంగడి,

పెద్దబజారు : : తిరుచినాపల్లి.

గదియారపు పేపరు ప్రారంభం

వర్ధమాన్ సెలఫోన్ ప్రారంభం బహుళ సప్తమి 1947 సంవత్సరం ఆగస్టు 9 శనివారం ఈ సప్తమి ప 2 19 ని వ్వె ఉ 8 0 వ్యవధి రా 12-38 ని వరకు ఉంటుంది.

బహుళ అష్టమి ఆగస్టు 10 ఆదివారం ఆ॥ అష్టమి ప 1 19 ఫర ఉ 7 50 ని.



వర్ధమాన్ సంస్థ ప్రారంభోత్సవము

శనివారమున

బ్రిటిష్ ఆర్థిక పరిస్థితి

"మనప్రజలు జీవించి యుండవలెనన్న, మనదేశము పెనుకిటిస్థితిని తిరిగి పొందవలెనన్న ఇతర దేశముల నుండి మనము ఎక్కువగా దిగుమతి చేసుకొనవలసి యుండును" అని అమెరికా వాణిజ్యశాఖ కార్యదర్శి అవిరల్ హారిమన్ చేసిన ప్రకటనకు, "మనము తిరిగి తల ఎత్తుకు నిలబడవలెనన్న, మన ప్రజలు ప్రాణావశిష్టముగ నైనను కాలక్షేపము చేయవలెనన్న మన ఎగుమతి వ్యాపారమును యుద్ధమునకు పూర్వముకంటే అనేక రెట్లు ఎక్కువ చేసుకొనవలసి యుండును" అన్న బ్రిటిష్ వాణిజ్య సంఘాధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రకటనకును వైరుధ్యము విపరీతముగ గోచరించినను, అమెరికా, బ్రిటన్ దేశములందలి పరిస్థితులనే గాక, అంతర్జాతీయ వ్యాపార ఆర్థిక రంగములందు ఈ ప్రభుత్వము ననుసరింపు విధానమును స్పష్టము చేసినది.

గత సంగ్రామమున బ్రిటిషు పరిశ్రమ శిథిలమైనంతగ మరే దేశపు పరిశ్రమలు చెబ్బతినిపోలేదు. జర్మను విమానదాడుల ఫలితముగ యంత్రాగారములు పూర్తిగ ధ్వంసమైనవి. నివాస గృహములు నిర్మూలమైపోయినవి. అందువలన బ్రిటన్ తన పరిశ్రమాలయముల తిరిగి స్థాపించుకొనుటకు, పరిశ్రమల కవసరమైన ముడిపదార్థముల సేకరించుటతో బాటు, ప్రజలకు గృహములు నిర్మించి ఇవ్వవలసియున్నది. ఆహార పదార్థముల సమకూర్చుట పలసియున్నది. ఇన్నింటికి ఎగుమతులపైననే ఆధారపడవలసి యున్నది. కాని యుద్ధకారణముగ బ్రిటన్ స్టర్లింగ్ దేశములన్నింటికి చుక్కిపడినది ఇతరదేశముల నాణెములు ఇనీసావసరముల సంపాదించుట కైనను తగినంతగలేవు. అందువల్లనే అమెరికానుండి అప్పుతీసుకొనవలసి వచ్చెను. ఈ సంవత్సరము అక్టోబరు మాసముతో అమెరికా అప్పుగా యివ్వవలసిన మొత్తము అంతయు తిరిపోవునని ఖజానా శాఖమంత్రి డాల్టన్‌గారు మొన్న కామన్సుసభలో బ్రిటన్ ఆర్థిక స్థితిపై జరిగిన చర్చకు సమాధానమిచ్చుచు తెలిపిరి.

బ్రిటిష్ కార్మిక ప్రభుత్వ భవిష్యత్తు ఈ ఆర్థిక విపత్తునుండి బయటపడుటమీదనే ఆధారపడియుండును. బ్రిటన్ పరిరక్షణయుద్ధమును సాగించవలసి యున్నదని, ఈ యుద్ధమునకూడ విజయము లభించగలదని తాము ఆశించుచున్నామని ప్రధాని ఆట్లీ చర్చను ప్రారంభించుచు తెలిపిరి. ఈ ఆర్థిక దుస్థితినుండి కోలుకొనుటకు కార్మికులు ఉత్పత్తి ఎక్కువ చేయుటకు, ప్రజలు తమ అనవసరములు తగ్గించుకొనవలసి యుండునని ఆట్లీ హెచ్చరించిరి.

1938 నుండి ప్రతి సంవత్సరము ఎగుమతులకు బాదాపు రెట్టింపు ఎగుమతులపై గత సంవత్సరమే చేయగలిగినది. అయినను ప్రజల ఆర్థిక స్థితిగతులలో గణింపదగ్గ మార్పే నిజము వచ్చియుండలేదు. 1930 సంవత్సరములో లిబరల్ పక్షము వారితో చేరి కార్మిక పక్షము మంత్రివర్గమును ఏర్పాటుచేసెను. ఆ అప్పు డక్కడనుండి ఇట్టి ఆర్థిక చిక్కులు సెటిల్మెంటు పలసి వచ్చెను. ప్రపంచమునందు ఆర్థిక పరిస్థితి మేఘావృతమై యున్నది. బ్రిటిష్ కార్మిక ప్రభుత్వము లిబరల్ సహకారులవారి లనుగూలవిధానము వల్ల పరిస్థితులు సరిచేయ లేకపోయెను. ఈ పరిస్థితులు ఏ ప్రభుత్వమూ కూడ బ్రిటన్ ప్రతికూలముగనే యుండును. అంతమాత్రమున కాలక్షేపప్రభుత్వం ఎత్తుకోవలసి యుండదు. ప్రజలు తమ ఆర్థిక పరిస్థితిని తిరిగి పొందవలెనన్న, మరిన్ని ఎక్కువ శ్రమలు ఓర్చుకొనవలసి యుండునని లిట్లీ హెచ్చరించిరి.

ప్రస్తుతము పరిస్థితులు అంచ ప్రతికూలముగ, అనుకూలముగ లేక్ర అమెరికా బ్రిటనుకు తోడ్పడుచునే యున్నది. స్వీయబలము నైనే ప్రభుత్వమును ఏర్పాటు చేసుకొన కలిగినది బ్రిటిషు కార్మికపక్షము. కనుక 1930 చరిత్ర పునరావృత్తము కావలదను శంకల కారణము కన్పించదు.

కన్సర్వేటివు పక్షము వారు ఈ ఆర్థిక విపత్తును ఉపయోగించుకొని కార్మికపక్షమును అధికారమునుండి తొలగించవలెనని యత్నించుచున్నది. సంకీర్ణమంత్రివర్గమును ఏర్పాటుచేయించుటకు కూడ కృషిచేయుచున్నది. కాని ఇరపక్షములతో మంత్రివర్గమును తిరిగి ఏర్పాటు చేయుటన్నది లేదని ప్రధాని ఆట్లీ విస్పష్టము చేసెను.

ఇండోనేసియన్ రిపబ్లిక్ ఆమోదం

(ప్రత్యేక ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 7: భారతదేశమునకు అధ్యక్షుడు కోరినట్లు యుద్ధవిరమణ విషయములను అయనకు అందజేయుటకు తమపక్ష ప్రతినిధులను ఎంపికచేయుటకు నేడు ఇండోనేసియన్ రిపబ్లిక్ ప్రభుత్వము నిర్ణయించినదని ఇండోనేసియన్ ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ సుబర్జో ఇక్కడ తెలిపిరి.

1938 నుండి ప్రతి సంవత్సరము ఎగుమతులపై గత సంవత్సరమే చేయగలిగినది. అయినను ప్రజల ఆర్థిక స్థితిగతులలో గణింపదగ్గ మార్పే నిజము వచ్చియుండలేదు. 1930 సంవత్సరములో లిబరల్ పక్షము వారితో చేరి కార్మిక పక్షము మంత్రివర్గమును ఏర్పాటుచేసెను. ఆ అప్పు డక్కడనుండి ఇట్టి ఆర్థిక చిక్కులు సెటిల్మెంటు పలసి వచ్చెను. ప్రపంచమునందు ఆర్థిక పరిస్థితి మేఘావృతమై యున్నది. బ్రిటిష్ కార్మిక ప్రభుత్వము లిబరల్ సహకారులవారి లనుగూలవిధానము వల్ల పరిస్థితులు సరిచేయ లేకపోయెను. ఈ పరిస్థితులు ఏ ప్రభుత్వమూ కూడ బ్రిటన్ ప్రతికూలముగనే యుండును. అంతమాత్రమున కాలక్షేపప్రభుత్వం ఎత్తుకోవలసి యుండదు. ప్రజలు తమ అనవసరములు తగ్గించుకొనవలసి యుండునని లిట్లీ హెచ్చరించ

విద్యార్థులపై అంక్షల రద్దు

యు. పి. ప్రభుత్వ నిర్ణయం

అల్మోరా, ఆగస్టు 7: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఇటీవలలో పరిక్షల్లో ఆక్రమ విధానాలు అవలంబించినందుకుగాను శిక్షింపబడిన విద్యార్థుల కందరకూ శిక్షలు రద్దుచెయ్యాలని యు. పి. ప్రభుత్వం నిర్ణయించింది. కాబట్టి 1948, 19 హైస్కూల్లు, కాలేజీ పరీక్షలకు హాజరు కానున్న ఆ విద్యార్థులు ఆయా పరీక్షలు వ్రాయవచ్చు.

బ్రిటను ఆర్థిక దుస్థితి

కఠోరనియమధారణ తప్పదని ప్రభుత్వనిర్ణయం

లండన్, ఆగస్టు 7: బ్రిటను ఆర్థిక క్లిష్టపరిస్థితిని అధ్యయనంచేయడం ప్రభుత్వం నూచించిన పథకాల అమలుగ్రహం తమ నిరవధి తెలుపుతూ రెండురోజులు చర్చ జరిగిన తర్వాత ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వ్యవ్యతిరేకంగా ఓటుచేశారు. అసలు చర్చ లేకుండా ఒక విశామతీర్మాన ప్రతిపాదనమీద జరిగింది ప్రభుత్వానికి 318 ఓటూ రాగా ప్రతిపక్షానికి 170 ఓట్లూ 148 ఓట్లు మెజారిటీతో ప్రభుత్వమే నెగ్గింది.

అమెరికా బ్రిటనుకు ఇచ్చిన ఋణం ఆర్థాబరు నెలలో పూర్తి అవుతుందని ఛాన్సలర్ ఆఫ్ది ఎక్స్‌చెక్కర్ డాల్టన్ ఇర్వాళ్ళ కామన్సుసభలో ప్రకటించాడు. కార్మికమంత్రివర్గం బ్రిటను ఆర్థికపరిస్థితిని చక్కదిద్దడానికి దేశంమీద కఠోరనియమాలను విధింపజూడడంవల్లనే ఇది సాధ్యమవుతుందని ఆయన అన్నాడు.

అయితే ప్రధాని నిశ్చయించిన ఖర్చు తగ్గింపు నియమాలు అంతకంటే ఎక్కువ కాలమే ఉండవచ్చు. అప్పటికీ ఇంకా ఖర్చుకాని కెనడా పెట్టుబడి 60 కోట్ల డాలర్లూ బంగారం, డాలరు మొదలైన నిల్వలు 60 కోట్ల పౌనులూ బ్రిటను ఇవ్వ దేలుతుంది.

డాల్టను రెండుగంటలసేపు దీర్ఘోపన్యాసం చేశాడుకాని బ్రిటనుకూ అమెరికాకూ రుణసమస్య విషయమై జరగనున్న పెద్ద ఎత్తు సంభాషణలలో ఏవీనివరాలు చర్చించబడతాయో చెల్లడించలేదు. కాని మొత్తానికి ప్రపంచంలో డాలరుకరువు త్వరలోనే వచ్చే అవకాశంఉన్నదని స్పష్టంచినట్లు.

అంతర్జాతీయ ప్రవృత్తిని ధిలా నుండి స్వాముత్తీసుకుపోవడానికి బ్రిటనుకున్నదనీ, కాని వచ్చే వార్షిక సమావేశంలో అంతర్జాతీయనిధి ప్రయోజనాలను మార్చుచేసి మరింత విస్తృతం చెయ్యడానికి వీలున్నదీ లేనిదీ లక్ష్మిన ప్రభుత్వాలతో కలిసి చర్చించవలసి ఉంటుందనీ ఆయన అన్నాడు.

ప్రస్తుత మానిషిలోనించి ఆడ్వాన్సు తీసుకోవడంలో ఒకపెద్దకష్టమున్నది. ఆడ్వాన్సుమొత్తమూ, కాలమూ బట్టి కడ్డీ లేటుగూడా పెరుగుతోంది.

డాల్టనుకు పూర్వం అయన చదవినలో ఉన్న పార్జాన్స్ ఆండర్సన్ ప్రతిపక్ష దృక్పథాన్నే బలపరిచాడు. ఏనిషంగా సైనా వస్తువుల ధరలు కంట్రోలుచేసి త్వరించడం మంచిదని ఆయన అన్నాడు.

సివిలు మిలిటరీ సర్వీసులకు బ్రిటిష్ పార్లమెంటు ప్రశంస

లండన్, ఆగస్టు 7: భారత దేశంలోని భారత బ్రిటిషు సివిలు మిలిటరీ సర్వీసులవారు చేసిన మహోత్తరసేవను బ్రిటిషు పార్లమెంటు ఉభయసభలూ ఇవ్వాళ సుహోత్కర్షభరితంగా ప్రశంసించాయి.

పీటి ప్రారంభ చేస్తూ కామన్సుసభలో బ్రిటిషు ప్రధాని ఆట్లీ ఇల్లా అన్నాడు.

"ఈ సర్వీసులు భారత ప్రజలకు స్వపరిపాలన కవసరమైన శిక్షణ ఇవ్వడంలో మహోత్తరసేవ చేశాయి. వీటికి అప్పుగున్నత సంప్రదాయం ఉన్నది. భక్తి శ్రద్ధలతో, సమర్థతతో హృదయ పూర్వకంగా దేశసేవ చెయ్యడంలో ఇవి అఖండఖ్యాతిఆర్జించుకున్నాయి. ధైర్య సాహసాలలో మరే దేశ సైన్యాలకూ భారత సైన్యాలు తీసిపోవు. ఆఖి ఎన్నో యుద్ధాల్లో మహోన్నత విజయాలు లాగించాయి."

ప్రభువుల సభలో బార్డ్ లిస్టోవెల్ ప్రసంగిస్తూ నిష్పాక్షికంగా న్యాయాన్ని ఆమలు పరచడంలోనూ, అంతరంగిక శాంతి భద్రతలు కాపాడడంలోనూ ఇవి మహోదాత్తంగా పని చేశాయని ప్రశంసించాడు.

ఇకమీద ఈ సర్వీసులు రద్దుకానున్నాయి కాబట్టి ఉభయసభల వారూ పూటి సేవను ప్రశంసిస్తూ ప్రశంసాతీర్మానాలను ఏక గ్రీవంగా ఆమోదించారు.

సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ ఢిల్లీ ప్రయాణం

సిమ్లా, ఆగస్టు 8: పంజాబు, బెంగాలు పరిహద్దుల నిర్ణయసభ్యాధ్యక్షుడు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ ఈరోజు ఢిల్లీకి బయలు దేరి వెళ్లాడు. పంజాబు పరిహద్దు నిర్ణయ సంఘసభ్యులు లాహోరు వెళ్లారు.

హైదరాబాద్ ఉద్యమం

(1 వ పేజీ తరువాయి)

లనే సంస్థానకాంగ్రెస్ కోరుతున్నది.

ముస్లిములలోక్క వినడుంగెస్తామనీ తండ్రులూ, తాతలూ ఇరుసు పొరుగున, సుహృద్భావంతో సామరస్యంతో నివసించారు. ఇప్పుడొక్కసారి ఆకస్మాత్తుగా, ముస్లిములు తాము సంస్థాన పాలకుల మనుకొనడానికిగానీ, హిందువులనడంచే, భియపడడానికిగానీ కారణం కనిపించదు. మన కల్పించుటనే సామ్రాజ్యాలూ, రాజరిక్యాలూ నిర్మూలనమైపోయాయి. బలవత్తర బ్రిటిషు సామ్రాజ్యమే ప్రజల అభిమతాలకు దాసోహమక తప్పలేదు. ఈ నాడు బ్రిటిషువారు ఈజిప్టునుంచి నిష్క్రమిస్తున్నారు. కనుక మీరంతా కాంగ్రెస్ కార్యక్రమం కొనసాగించండి. నిజాం సంస్థానం భారత సమాఖ్యలో చేరాలని బహిరంగ వేదికలపైనుంచి ఉద్ఘాటించండి.

శ్రీ కేశవరావుగారు చివరిమాటగా అంటుండగా ఖమ్మంమెట్టు కాంగ్రెసు నాయకులు ఎన్. మహమ్మద్ అక్బర్, పోలీసు ఇన్‌స్పెక్టరు రిజర్వుపోలీసు దళంతోవచ్చి, కేశవరావు, వెంకట్రాజు గార్లను అరెస్టుచేశారు. దరిమిలాను సభకు వచ్చినవారిలో ఇద్దరిని కస్టడీలోకి తీసుకొన్నారు.

నిన్నను మధిరలో ముస్లిములు తప్ప మిగతా అందరూ కాంగ్రెసు సభ్యులుగా నమోదుచేశారు. స్థానిక హైస్కూలు విద్యార్థులు సూచనలు వెళ్లలేదు. మధిరలో ఒక సైనికదళం ఉంచారు. అదికాక రెండు రిజర్వు పోలీసు పటాలాలను కూడా వుంచారు.

తిరుపూరు తాలూకా ప్రజలు పరిహద్దు దాటి నిజాం ప్రదేశంలోకి రాకుండా రిజర్వుపోలీసులు అటకాయిస్తున్నారట. ఆ తాలూకా గ్రామాలవారు బెజవాడ రావడానికి త్వరగా వున్న రైలుస్టేషను మధిర ఒక్కటే.

హైదరాబాద్‌లో రామానంద తీర్థాగారి కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 7: హైదరాబాదు ఇండియన్ యూనియన్‌లో చేరవలెనని ఆందోళన సాగించడానికి సంస్థాన కాంగ్రెసువారు లాగడ చేసుకున్న తీర్మానసారం, హైదరాబాదులో ఇవాళ ప్రొద్దున సంస్థాన కాంగ్రెసు అగ్రనేతలైన స్వామీరామానంద తీర్థగారు ఒక బహిరంగసభాసమావేశంలో కాంగ్రెసు పతాకను ఎగరవేసి ఉద్యమానికి శ్రీకాంది ప్రస్తావన చేశారు. హైదరాబాదులోనూ, సికింద్రాబాదులోనూ హిందువుల దుకాణాలన్నీ మూసివేయబడినవి. విద్యార్థులెవ్వరూ ఇవాళ క్లాసులకు హాజరు కాలేదు.

నగరపరిస్థితి యథాపూర్వకంగా ప్రశాంతంగానే ఉన్నది. ప్రజలు జాగరూకతతోనూ, క్రమశిక్షణతోనూ ప్రవర్తిస్తున్నారు. ఇవాళ ప్రొద్దున జరిగిన సమావేశానికి పోలీసులుకూడా హాజరైనారుగాని వారేమీ జోక్యం కల్పించుకోలేదు. సమావేశం ప్రశాంతంగా, నిర్విఘ్నంగా సాగిపోతోంది.

ఆయుధాలు చేతబట్టుకొని వీధులలో ఎవ్వరూ తిరగరాదనిషేధోత్తర్వు జారీచేయడం చాలా ఉపకరించింది. ఈ ఉత్తర్వువల్ల ప్రజలకు మళ్లీ కొంతవరకు ధైర్యవిశ్వాసాలు చేకూరినై. అసాఫియా సీనల్‌కోడీలోని 145 వ సెక్షనును ఉపసంహరించి, 4 గురికంటె ఎక్కువమంది సమావేశం కాకూడదని మరో నిషేధోత్తర్వు కూడా జారీచేయబడింది; ఈనిషేధోత్తర్వు ఇవాళ ప్రొద్దున 11 గం. నుంచి అమలులోకి వస్తుంది.

స్వామీ రామానందతీర్థగారు బహిరంగ సమావేశంలో త్రివర్ణపతాకను ఎగరవేస్తూ సంస్థానకాంగ్రెసు యొక్క వాంఛను పునరుద్ఘాటించారు. హైదరాబాదు వంటనే ఇండియన్ యూనియన్‌లో చేరవలెనని ఈవిషయంలో సంస్థానప్రభుత్వంపై వత్తిడి తెస్తున్న ప్రజలను అభినందిస్తున్నాను. సంస్థానకాంగ్రెసు యొక్క ధ్యేయం శాంతియుతంగానే సాగిస్తుందనే నిశ్చయం చెప్పగోరుతున్నాను. కోపహేతువులు ఎన్ని ఉన్నప్పటికిన్నీ ఎవరు ఎంతగా రెచ్చగొట్టినప్పటికిన్నీ సరకు చేయకుండా, ప్రజలు ప్రశాంతంగా క్రమశిక్షితులైన యోధులవలె ప్రవర్తించాలని హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను."అని స్వామీ రామానందతీర్థగారు తమ ఉపన్యాసం ముగించారు.

"హైదరాబాదు ఇండిపెండెన్స్ యూనియన్లో చేరాలి." అని వ్రాసియున్న బ్యాడ్జీలు వేలకొలదిగా సమావేశమైన జనసమూహానికి పంచిపెట్టబడినవి. పతాక వందనానంతరం "కాంగ్రెసు జిందాబాద్" అన్న జయధ్వానాల మధ్య సమావేశం ముగిసింది.

బహిరంగసభ

హైదరాబాద్, ఆగస్టు 7: బహిరంగ సమావేశాలు జరుపకూడదన్న నిషేధోత్తర్వును ఉల్లంఘించడానికి హైదరాబాదు సంస్థాన కాంగ్రెసువారు నేటి సాయంత్రం శాంతియాత్ర నిర్వహించిన ప్రయత్నం నిష్ఫలమైంది. నిషేధోత్తర్వుకు వ్యతిరేకంగా ఈ ఉల్లంఘన బజార్‌లో సాయంత్రం 5 గంటలకు సంస్థాన కాంగ్రెసువారు సభజరపడానికి సిద్ధపడ్డారు. ఆ సమావేశస్థలానికి వచ్చేపరికిఅక్కడఅంతా నిర్మానుష్యంగా ఉన్నది. కొద్దిమంది పోలీసులు, ఇద్దరో, ముగ్గురు పత్రికా ప్రతినిధులు తప్ప సమావేశస్థలంలో ఎవ్వరూలేరు. అప్పుడు పోలీసు అసిస్టెంట్ కమిషనర్ స్వామీ జీ దగ్గరకు వెళ్లి, సమావేశానికి ప్రేక్షకులెవరూ రానందున ఆయన నిషేధోత్తర్వును ఉల్లంఘించినట్లు తాను పరిగణించడంలేదనీ, ఇంటికి వ్వేచ్ఛగా తిరిగివెళ్లి పోవచ్చుననీ, చెప్పాడు.

స్వామీజీ ఆంతట తన సహచరులతో సమావేశంలో ఉన్న ట్రక్ టరు వద్దకు వెళ్లి, ఆక్కడ చుట్టు ప్రక్కల డాబాలమీద నిలబడిచూస్తున్న జనాన్ని ఉద్దేశించి బిగ్గరిన్న ఉపన్యాసం చేశాడు. ఇండియన్ యూనియన్లో చేరడం విషయమై హైదరాబాదు ప్రభుత్వం ఆవలంబిస్తున్న తటస్థవైఖరిని అధిక్షేపించడమే, తామీ సమావేశంద్వారా తెల్పుతున్న ఉల్లంఘించడం యొక్క ఉద్దేశ్యమనీ, అదలు ఉద్యమం త్వరలోనే ప్రారంభించబడుతుందనీ వాచ్యంగా

అయితేఉద్యమంపరిగా ఏ తేదీనప్రారంభించబడుతుందన్న విషయంతా నిశ్చయంగా చెప్పలేనన్నాడు. సంస్థాన కాంగ్రెసు యొక్క ఆహ్వానాన్ని అందుకోడానికి ప్రజలు సంసిద్ధంగా ఉండాలనీ, ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడి ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి బద్ధకంకణులుకావాలనీ, స్వామీజీ అన్నారు. రానున్న ఉద్యమం దౌర్జన్యవిరహితంగాను శాంతియుతంగానూ సాగించబడుతుందనీ, ముస్లింలకుగాని ఏఇతర వర్గానికిగాని అపకారం చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ ఉద్యమం తలపెట్టబడలేదనీ, రామానందతీర్థ గారు విస్పష్టం చేశారు.

అధ్యక్షుని ఉపన్యాసానంతరం, జోషీ, గుప్తా గారలుకూడా ఉపన్యాసాలు చేశారు. అప్పుడు, వెంటవచ్చిన అసిస్టెంటు పోలీసుకమిషనరు, ఉపన్యాసాలు వినడానికి శ్రోతలు ఎవరూ అక్కడలేనందున తాను వీటిని ఉపన్యాసాలుగానే పరిగణించడం లేదనీ, స్వామీజీ తనఇష్టవచ్చిన చోటికి వ్వేచ్ఛగా వెళ్లిపోవచ్చుననీ మళ్లీ చెప్పాడు. స్వామీజీ ఆంతట నిర్మాణగూడాలో ఉన్న స్వగృహానికి మోటారులో వెళ్లిపోయారు. వెంటనే మూసివేసిన గోట్లు అన్నీ తెరిచి పోలీసులుకూడా సమావేశస్థలం నుంచి తరలిపోయినారు.

ఇవాళ రోజు అల్లా మొత్తంమీద ప్రశాంతంగానే గడిచిపోయింది.

సహాయనిషేధోత్తర్వును ఉల్లంఘించారన్న నేరంకింద ఇవాళ నగరంలో 25 మందిని అరెస్టుచేశారు. 5 రూ. దగ్గర్నుంచి 15 రూ. దాకా జరిమానాలు విధించి వెంటనే వారిని విడుదల చేశారు. స్వామీ రామానందతీర్థగారు శీఘ్ర ప్రకటన చేశారు:-"నిన్నటి నిర్ణయాన్ని అనుసరించి, నేను సుల్తాన్ బజారువద్ద ఇవాళ సమావేశనిషేధోత్తర్వును ధిక్కరించాను. నన్ను మరుసటి అరెస్టుచేశారు. కాని దరిమిలాను ఒక్కక్షణమన్నతలోపలీసు అధికారి నాచుట్టగారు వచ్చి నేను విడుదలయినానని చెప్పారు. నేడు చుట్టుపక్కల నిలుబడిఉన్న జనాన్ని ఉద్దేశించి మళ్లీ 15 నిముషాలసేపు ఉపన్యాసం చేశారు.

అయినప్పటికీ ఆ ఆఫీసరు నన్ను అరెస్టు చేయనన్నాడు. అప్పుడు నేను సమావేశానికి వచ్చిన జనాన్ని ఇబ్బంది పెట్టి వెళ్లిపోవలసిందని కోరాను. నేటి శౌర్యక్రమాన్ని పర్యంగా ఈనాసాగించినందుకు ప్రజలను అభినందిస్తున్నాను. సంస్థానకాంగ్రెసుయొక్క శాంతియుత శౌర్యప్రణాళి త్వరలోనే ప్రకటించబడుతుంది."

నగరపరిస్థితి గురించి ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 7: ఇవాళ నిజాం ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది:—

నేటిదినం ప్రశాంతంగానే గడిచిపోయింది. విపరీత సంఘటన లేక్కడా జరగలేదు. ప్రభుత్వం జారీచేసిన నిషేధాజ్ఞలు శాంతిరక్షణకు చాలా ఉపకరించినట్లే. ప్రభుత్వానికి తెలిసినంతవరకు జనాభాలో ఏవర్గమూ నిషేధాజ్ఞలను ధిక్కరించలేదు. సంస్థాన కాంగ్రెసువారు తాము పెట్టుకున్న కార్యక్రమంలో ఒక్కటి మాత్రమే సాగించారు; అధికారులు ఇందుకు ఆక్షేపణ పెట్టలేదు. ప్రభుత్వోద్యోగులు, బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు, ప్రకర్షలు పన్నెండు నేటి కార్యక్రమంలో ఉన్నవిగాని చివరికి ఇవి ఏవీ జరగలేదు."

ప్రజలలో భీతావహం పురికొల్పే ధ్యేయంతో అసత్యప్రచారంలు పుకార్లు వాటిని కఠినంగా శిక్షించవలసినదనీ, కానవసరమైతే కాల్పులు జరపడానికి కూడా వెనుదీయరాదనీ, ప్రభుత్వం నిశ్చయించుకొంది.

సంస్థానాల స్వాతంత్ర్య ప్రకటన హక్కు

నిజాం ప్రభుత్వ పత్రిక హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 6: బ్రిటిషు సార్వభౌమత్వం అంతంకాగానే సంస్థానాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించటం కాని, ఏదో ఒక డొమినియన్లో చేరటం కాని చేయవచ్చును. ఈ మూడ్రాన్నిసిద్ధాంతరీత్యా అంగీకరించి, ఆనరించి పోయే సమయానికి అడ్డు రావటం చాల అసంబద్ధంగావున్నది, అని నిజాం ప్రభుత్వపు పత్రపత్రిక 'న్యూ హైదరాబాద్' వ్రాసింది.

"ఈ విషయంలో మాచేత నిగ్రహాన్ని, మమ్మల్ని తొందర పెట్టి ఎదురూ చేయించలేరు. సంస్థాన ప్రజల్లో చిన్నదికాని, పెద్దదికాని, ఏ వర్గానికైనా వ్యతిరేకంగా ఊరికే ఊరేగింపు జరిపినప్పటికీ, ఆధికారులు వారు విద్యార్థులని చెప్పి చాలా సహిష్ణుతతో జోక్యం కల్పించుకోకుండా ఊరుకున్నారు. విద్యార్థులు కొన్నిచోట్ల దురుసుమారి ప్రవర్తించడం కూడా జరిగింది. కాని అప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు ఊరుకున్నారు. చివరికి ఊరేగింపు ఉస్మానియా యూనివర్సిటీ వద్దకు వచ్చేసరికి అక్కడి విద్యార్థులు విశృంఖలంగా ప్రవర్తించడం మొదలెట్టారు. పోలీసులమీదికి రాళ్లు రువ్వడమన్నా ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు మీద చేయి చేసుకోడమన్నా జరిగింది. పరిస్థితిని అదుపులో ఉంచడానికి లారీఛార్జీ చేయడం కన్న గత్యంతరం లేకపోయింది. పోటీసులు అప్పటికి అధిక బలప్రయోగం చేయకుండా స్వల్పంగా లాఠీఛార్జీ చేసి, ఊరేగింపు చెదరగొట్టారు."

జులై 31 న జరిగిన లాఠీచార్జీ గురించి ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 5: జులై 31 వ తేదీన విద్యార్థుల మీద జరిగిన లాఠీ ఛార్జీ గురించి నిజాం ప్రభుత్వం క్రింది ప్రకటన చేసింది:—

పత్రికలలో ఈ విషయం గురించి చాలా అసత్యవార్తలు ప్రకటించబడినవి. అసలు సంగతి ఇది. నరేంద్ర ప్రసాద్ పక్కేనా అరెస్టుకు అధికారి సూచకంగా విద్యార్థులు జులై 31 వ తేదీన స్కూళ్లు కాలేజీలు వశిపెట్టి ఊరేగింపు చేశారు. ప్రభుత్వ స్వతికేకమైన నిబంధనలు చేస్తూ, నిషేధాజ్ఞలు వ్యతిరేకంగా ఊరేగింపు జరిపినప్పటికీ, అధికారులు వారు విద్యార్థులని చెప్పి చాలా సహిష్ణుతతో జోక్యం కల్పించుకోకుండా ఊరుకున్నారు. విద్యార్థులు కొన్నిచోట్ల దురుసుమారి ప్రవర్తించడం కూడా జరిగింది. కాని అప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు ఊరుకున్నారు. చివరికి ఊరేగింపు ఉస్మానియా యూనివర్సిటీ వద్దకు వచ్చేసరికి అక్కడి విద్యార్థులు విశృంఖలంగా ప్రవర్తించడం మొదలెట్టారు. పోలీసులమీదికి రాళ్లు రువ్వడమన్నా ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు మీద చేయి చేసుకోడమన్నా జరిగింది. పరిస్థితిని అదుపులో ఉంచడానికి లారీఛార్జీ చేయడం కన్న గత్యంతరం లేకపోయింది. పోటీసులు అప్పటికి అధిక బలప్రయోగం చేయకుండా స్వల్పంగా లాఠీఛార్జీ చేసి, ఊరేగింపు చెదరగొట్టారు."

బొంబాయి లో హైదరాబాదినోత్సవం

12 వేల కార్మికులసమ్మె

బొంబాయి, ఆగస్టు 7: దక్కను హైదరాబాదు సంస్థానంనుంచి వచ్చిన దాదాపు 12 వేల మంది బట్టల మిల్లుల కార్మికులు 'హైదరాబాదుడే' సందర్భంలో పనిలోకి వెళ్లడం మానివేశారు అందుమూలంగా ఇక్కడ్డ మిల్లులు పూర్తిగా నుయ్యవలసి వచ్చింది. మరి మూడు మిల్లులు సగంసగం మాత్రమే పనిచేస్తున్నాయి.

నాకోయంబద్ద కార్మికులను పనిలో నికివెళ్లవద్దని పికెటింగు చేస్తుండగా ఇద్దరు నాకోయ్ కార్మికులే అరెస్టు అయ్యారు.

ప్రముఖుల సందేశాలు

(1 వ పేజీ తరువాయి)

రహిత పద్ధతులపైతమ జన్మహక్కులను నిలబెట్టుకోవాలని నేను ఆశించుచున్నాను. స్వాతంత్ర్యం: ప్రియులైన ఆంగ్లమహాజనులు తమ బంధుమిత్రులను సైనాం అంగ్రులకు తమ సానుభూతిసహాయ్యం సంపత్తులు నిచ్చి వారికి విజయమును చేకూర్చవలెనని నేను కోరుచున్నాను.

శ్రీ చన్నారెడ్డి విశ్వనాథంగారి సందేశం

హైదరాబాదులో సంస్థాన కాంగ్రెసు పార్టీ పత్యాగ్రహోద్యమం ప్రారంభించే సందర్భంలో శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథంగారు ఆంధ్రపత్రిద్వారా యీ సందేశం యిస్తున్నాను.

"హైదరాబాదులో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజలుసాగిస్తున్న ఉద్యమం జయప్రదంగాతొందరసాగాలనినాహార్వాసం. ఎంగుచేతనంచేసి పదిమంది ప్రజలు కలిసి వెళ్లినదానికంటే ఎవరం ఉన్నా మనని వాహ్వాన్లలో వెళ్లినా, ఇంతమంది ప్రజలు చేసే శ్రేష్ఠ స్వాతంత్ర్యం కోసం ఉద్యమం సాగించేటప్పుడు పురుషయత్నానికి తోడు దైవం తోడ్పాటు ఉండితీరుతుంది.

దేశవిభజనవల్ల ఇండియా ఆహార పరిస్థితిలో వచ్చేమార్పులు

ప్రత్యేక నిపుణులసంఘ నియామకానికై రాజన్ బాబు ఆలోచన

మూడేళ్ళ ఆహారప్రణాళిక ఏర్పాటు?

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 7: దేశవిభజనవల్ల ఇండియా డొమినియన్ ఆహారపరిస్థితులలో కలిగే మార్పులను చర్చించేందుకూ, వచ్చే 3 సంవత్సరాలకూ ఒక ఆహార ప్రణాళికను నిర్మించేందుకూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఒక నిపుణుల సంఘాన్ని నియమించడానికి ఆలోచిస్తున్నాడు. దీనికి చైర్మన్‌గా ఉండవలసిందని రిజర్వ్‌బ్యాంకు గవర్నరు సర్ చింతామణి దేశముఖ్‌గారిని అడిగినట్లు తెలుస్తున్నది. ఆయన అంగీకరించకపోతే మధ్యరాష్ట్రాల ఆహార మంత్రి ఆర్. కె. పటేల్‌ను నియమించవచ్చును.

తెలంగాణలో కాంగ్రెస్ నాయకుల అరెస్టులు

ఖమ్మం మెట్టులో

కొజవాడ, ఆగస్టు 8: సంస్థాన కాంగ్రెస్ ఆదేశానుసారం నిన్నను ఖమ్మం మెట్టులో జరిగిన కాండ్లోల్ధినం చందర్ భంలో డాక్టర్ జి. ఉపేంద్రరావు, నాగేశ్వరరావుగార్లు అరెస్టయ్యారు. తొలిపాట పంకటరామన్‌రావుగారు మరొకచోట, 600 మందికూడిన సభలో ఉపన్యసిస్తూండగా, పోలీసులవచ్చి జనాన్ని లాఠీలతో చెదరగొట్టారు. 6 గురికి గాయాలుతగిలాయి. కమ్మన్‌రావు, హీరాలాల్ గార్లను కస్టడీలోకి తీసుకొన్నారు.

వరంగల్లులో

వరంగల్లులోనిన్న పూర్ణిమాడాల్ జరిగింది. విద్యార్థులం నూర్కృసభలేదు. పట్టణంలోని వివిధచేటల కాంగ్రెసుశాఖాలయాలపై పతాకాలం ఎగురవేశారు. వరంగల్లుగోటలో మద్దిశెట్టిలక్ష్మీనరసయ్యగారూ, హనుమకొండలో కె భద్రయ్యగారూ అరెస్టు అయ్యారు.

మధిరలో అరెస్టుచేసిన జమలాపురం కేశవరావుగారిని కె వెంకట్రాజుగారితో పాటు వరంగల్లు సెంట్రల్ జైలుకు తీసుకువెళ్లారు. మరుమూల గ్రామాలలోకూడా కాసనోల్లంఘన సభలు జరిగినట్లు తెలుస్తున్నది. (స్వ. వి)

వరంగల్లు దురంతాల విరసనసభ

కొండపల్లి, ఆగస్టు 4: నిజాంప్రభుత్వ నిరంకుశ విధానాన్ని తీవ్రముగా నిరసిస్తూనూ, వరంగల్లులో ఆత్యాచారములకు, అన్యాయములకు సరియైన సోదర ప్రజలకు సానుభూతి తెలియజేస్తూను కొండపల్లి యువజన కాంగ్రెస్ సమావేశములో తీర్మానించారు. సమావేశమునకు డి. మధుసూదనరావుగారు అధ్యక్షత వహించారు.

బొంబాయిలోని నిజాం మాంద్రులసభా తీర్మానాలు

బొంబాయి, ఆగస్టు 4:

హైదరాబాదు రాజ్యములనుండి వచ్చి బొంబాయిలో నివసించుచున్న ఆంధ్రులు ఆనేకులు ఈ 3 వ తేదీన నిన్న పరేలులో నొకసమావేశము జరుపుకొనిరి. హైదరాబాదు రాజ్య కాంగ్రెసు సంఘ నాయకులలో నొకరగు భీందుదిగంబరరావుగారు అధ్యక్షత వహించిరి. వారాయణశంకు, మన్నేటి, చిల్కా, మున్నగువారు హైదరాబాదు రాజ్యములోని ప్రజలకు స్వాతంత్ర్యము లేకుండుటను గూర్చి ఉపన్యసించిరి. హైదరాబాదు రాజ్యము వెంటనే ఇండియన్ యూనియన్‌లో చేరవలెనని, నిజాం గారు ప్రజలకు స్వపరిపాలనా నిధానమునూ ప్రవేశపెట్టవలెనని కోరుచూ రెండు తీర్మానములు గావింపబడెను.

బొంబాయి లో హైదరాబాదినోత్సవం

12 వేల కార్మికులసమ్మె

బొంబాయి, ఆగస్టు 7: దక్కను హైదరాబాదు సంస్థానంనుంచి వచ్చిన దాదాపు 12 వేల మంది బట్టల మిల్లుల కార్మికులు 'హైదరాబాదుడే' సందర్భంలో పనిలోకి వెళ్లడం మానివేశారు అందుమూలంగా ఇక్కడ్డ మిల్లులు పూర్తిగా నుయ్యవలసి వచ్చింది. మరి మూడు మిల్లులు సగంసగం మాత్రమే పనిచేస్తున్నాయి.

నాకోయంబద్ద కార్మికులను పనిలో నికివెళ్లవద్దని పికెటింగు చేస్తుండగా ఇద్దరు నాకోయ్ కార్మికులే అరెస్టు అయ్యారు.

ప్రముఖుల సందేశాలు

(1 వ పేజీ తరువాయి)

రహిత పద్ధతులపైతమ జన్మహక్కులను నిలబెట్టుకోవాలనీ నేను ఆశించుచున్నాను. స్వాతంత్ర్యం: ప్రియులైన ఆంగ్లమహాజనులు తమ బంధుమిత్రులను సైనాం అంగ్రులకు తమ సానుభూతిసహాయ్యం సంపత్తులు నిచ్చి వారికి విజయమును చేకూర్చవలెనని నేను కోరుచున్నాను.

శ్రీ చన్నారెడ్డి విశ్వనాథంగారి సందేశం

హైదరాబాదులో సంస్థాన కాంగ్రెసు పార్టీ పత్యాగ్రహోద్యమం ప్రారంభించే సందర్భంలో శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథంగారు ఆంధ్రపత్రిద్వారా యీ సందేశం యిస్తున్నాను.

"హైదరాబాదులో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజలుసాగిస్తున్న ఉద్యమం జయప్రదంగాతొందరసాగాలనినాహార్వాసం. ఎంగుచేతనంచేసి పదిమంది ప్రజలు కలిసి వెళ్లినదానికంటే ఎవరం ఉన్నా మనని వాహ్వాన్లలో వెళ్లినా, ఇంతమంది ప్రజలు చేసే శ్రేష్ఠ స్వాతంత్ర్యం కోసం ఉద్యమం సాగించేటప్పుడు పురుషయత్నానికి తోడు దైవం తోడ్పాటు ఉండితీరుతుంది.

తెలంగాణలో కాంగ్రెస్ నాయకుల అరెస్టులు

ఖమ్మం మెట్టులో

కొజవాడ, ఆగస్టు 8: సంస్థాన కాంగ్రెస్ ఆదేశానుసారం నిన్నను ఖమ్మం మెట్టులో జరిగిన కాండ్లోల్ధినం చందర్ భంలో డాక్టర్ జి. ఉపేంద్రరావు, నాగేశ్వరరావుగార్లు అరెస్టయ్యారు. తొలిపాట పంకటరామన్‌రావుగారు మరొకచోట, 600 మందికూడిన సభలో ఉపన్యసిస్తూండగా, పోలీసులవచ్చి జనాన్ని లాఠీలతో చెదరగొట్టారు. 6 గురికి గాయాలుతగిలాయి. కమ్మన్‌రావు, హీరాలాల్ గార్లను కస్టడీలోకి తీసుకొన్నారు.

వరంగల్లులో

వరంగల్లులోనిన్న పూర్ణిమాడాల్ జరిగింది. విద్యార్థులం నూర్కృసభలేదు. పట్టణంలోని వివిధచేటల కాంగ్రెసుశాఖాలయాలపై పతాకాలం ఎగురవేశారు. వరంగల్లుగోటలో మద్దిశెట్టిలక్ష్మీనరసయ్యగారూ, హనుమకొండలో కె భద్రయ్యగారూ అరెస్టు అయ్యారు.

మధిరలో అరెస్టుచేసిన జమలాపురం కేశవరావుగారిని కె వెంకట్రాజుగారితో పాటు వరంగల్లు సెంట్రల్ జైలుకు తీసుకువెళ్లారు. మరుమూల గ్రామాలలోకూడా కాసనోల్లంఘన సభలు జరిగినట్లు తెలుస్తున్నది. (స్వ. వి)

వరంగల్లు దురంతాల విరసనసభ

కొండపల్లి, ఆగస్టు 4: నిజాంప్రభుత్వ నిరంకుశ విధానాన్ని తీవ్రముగా నిరసిస్తూనూ, వరంగల్లులో ఆత్యాచారములకు, అన్యాయములకు సరియైన సోదర ప్రజలకు సానుభూతి తెలియజేస్తూను కొండపల్లి యువజన కాంగ్రెస్ సమావేశములో తీర్మానించారు. సమావేశమునకు డి. మధుసూదనరావుగారు అధ్యక్షత వహించారు.

బొంబాయిలోని నిజాం మాంద్రులసభా తీర్మానాలు

బొంబాయి, ఆగస్టు 4:

హైదరాబాదు రాజ్యములనుండి వచ్చి బొంబాయిలో నివసించుచున్న ఆంధ్రులు ఆనేకులు ఈ 3 వ తేదీన నిన్న పరేలులో నొకసమావేశము జరుపుకొనిరి. హైదరాబాదు రాజ్య కాంగ్రెసు సంఘ నాయకులలో నొకరగు భీందుదిగంబరరావుగారు అధ్యక్షత వహించిరి. వారాయణశంకు, మన్నేటి, చిల్కా, మున్నగువారు హైదరాబాదు రాజ్యములోని ప్రజలకు స్వాతంత్ర్యము లేకుండుటను గూర్చి ఉపన్యసించిరి. హైదరాబాదు రాజ్యము వెంటనే ఇండియన్ యూనియన్‌లో చేర



టాల్కం పౌడరు

మీ చిన్నపొందర్యానికి, ఆరోగ్యానికి రక్షణకొరకే ఏర్పరుపం అద్వితీయ సమ్మేళనము.

డిస్ట్రిబ్యూటర్లు:

కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్సు, బెజవాడ.

ప్రథమ మద్రాస్ ప్రొవిన్షియల్ ఫ్రూట్ అండ్ వెజిటబుల్ మర్చంట్సు అండ్ కమిషన్ ఏజంట్సు కాన్ఫరెన్సు 1947.

పై సమావేశము మద్రాసు సెంట్ జేవియర్స్ హాలులో 1947 సంవత్సరం సెప్టెంబరు 5, 6, 7 తేదీలలో జరుపబడును. ఈ సమావేశమునకు డెలిగేట్లుగా చేరగోరు పండ్లు, కూరగాయల వర్తకులు, కమిషన్ ఏజంట్లు, డెలిగేట్ రుసుము క్రింద 20-8-47 లోగా రు. 10/- లు చెల్లించి వారిచేర్లను రిజిస్టరు చేసుకొనవలెనని కోరుచున్నాము.

డెలిగేట్లందరకు అన్ని వసతులు ఏర్పాటు చేయబడును.— ఈ నెల 20 తేదిలోగా డెలిగేట్ల తీర్మానములు పై ఆఫీసుకు చేరవలెను.

జి. శ్రీరాములు నాయుడు,
జనరల్ శెక్రటరీ, 12, బందరు వీధి, జి. టి. మద్రాసు.

స్పెషల్ ఆఫరు

ర్లోడియా శాక్రైన్ పొడరు 550

ఒక పౌను ప్యాకింగులలో దొరకును.

మొత్తంగా కొనేవారికి ప్రత్యేక ధర.

అమర్‌చంద్ శోభాచంద్

కెమిస్టులు & డ్రగ్గిస్టులు,
95, సైనియప్పనాయక్ వీధి,
మదరాసు 3.

టెలిగ్రామ్సు: "ZAMA" టెలిఫోన్: 2182.



నాణ్యములో ధరలో మార్పులేదు

CAVANDER'S
MAGNUMS

అధిక పెద్ద సిగరెట్లు

10 సిగరెట్ల పెట్టె ఒకటి 5 అణాలు
50 సిగరెట్ల డబ్బా ఒకటి రు. 1-10-0
అమలులోనున్నచోట్ల స్థానికపన్నులు వేరు

ఇండియా పొరిన్ ఏజంట్లు:

డి. మాక్రొహోలో అండ్ కంపెనీ, లిమిటెడ్.,
బొంబాయి, [illegible] ఢిల్లీ, & మద్రాసు.

అగస్టు 15 ఉత్సవముల కార్యక్రమము

ఆంధ్ర కాంగ్రెసు కమిటి కార్యదర్శి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ ప్రకాశంగారు ఓబులరెడ్డిగారు మాకు ఈ క్రింది తంతివార్త పంపుచున్నారు: "ఆగస్టు 15 వేదిన జరుగు శుభ లన్నిటిలోను నెనుపదగిన ప్రకటన నొకదాని నిఖిలాంధ్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటి వారు తయారు చేసియున్నారు. ఈ ప్రకటనను జిల్లాకాంగ్రెస్ కమిటీలన్నిటికి తెలుగులో పంపుచున్నాము. స్థానికకాంగ్రెస్ కమిటీలు మన్ననునని, కాంగ్రెస్ వాదులు అనుటిమ జిల్లాకాంగ్రెస్ కమిటీలకు వ్రాసి వానిని తెప్పించుకొనగలుగును. ఆగస్టు 15 వేదికి పూర్వము ఈ ప్రకటనను ప్రచురింపగూడదు. మతికలహముల మూలమున నిషేధాజ్ఞలు గానింపబడుటవల్ల యెన్నిక సైనను సభలు జరుపకపోవడం జరిగినయెడల కాంగ్రెసువాదులు కొద్దినుంది ఒకచోట చేరికాని, లేయించిన్లలో నుండేశ్లమైనాని ఈ ప్రకటనను చదువు వినుము. నుపరిస్థలించిన స్వాతంత్ర్యమును గుర్తించుకొన స్వాభినీకృత ప్రయత్నమును గానించు ప్రతిజ్ఞ ఈ ప్రకటనలో కలదు. మనదేయి బాధ పోయిన విక్రమమును సాధించు ప్రతిజ్ఞ ఈ ప్రకటనలో కలదు. ఆనాడు నిర్వహింపవలసిన కనీస కార్యక్రమము, ఉదయమున జాతీయపతాక ప్రతిష్ఠాపనము, సాయంకాలము సభలు జరుపుటయై యున్నది. పంచిపెట్టుటకై జిల్లాకాంగ్రెస్ కమిటీలకు మేము పంపిన మూర్తి కార్యక్రమపట్టికకు సదరు జిల్లాకాంగ్రెస్ కమిటీలకు తోడుచేయున్న కాంగ్రెసు సంఘములు స్థానికావసరములనుబట్టి మరే అంశమునైనను చేర్చవచ్చును. కాంగ్రెస్ కమిటీలు పతాకాంటు ముద్దగుమాత్రమే వాడవలెను. మిల్లుబట్టగాని, మరేవిధమైన బట్ట గాని వాడరాదు. పాత పతాకలలో కొద్ది మార్పు గావింపబడినది. పతాకలలో పైన పంకుమువర్ణము, మధ్య తెలుపు, క్రింద ఆకుపచ్చవర్ణము వుండవలెను. తెలుపుచార మధ్య 24 ఆకులుగల ఆశోకుని చక్రముండవలెను. ఈ చక్రము నీలిమవర్ణముకలదై యుండవలెను. జాతీయపతాకము సప్తయి చేయుగలరాయని యభ్యర్థన లేఖలు చాలా జిల్లాలనుండి మా కార్యాలయమునకు వచ్చుచున్నవి. అ. భా. చరఖా సంఘం ఆంధ్ర శాఖకు మేము ప్రాసీయున్నాము. ఇంతలోపల వారు పతాకాలకై అ. భా. చరఖా సంఘము వారికి వ్రాయవచ్చును. కొత్త జాతీయపతాకలు లభ్యము కానియెడల పాత పతాకలనే వాడవచ్చును. కనుక మీ ప్రాంతములలో ప్రతి పట్టణము, ప్రతిపల్లె శ్రద్ధవహించి, స్వాతంత్ర్యోత్సవమునువిమ్ముగా, సముచితంగా, గంభీరంగా జరుపునట్లు ప్రతి కాంగ్రెస్ కమిటీ చూడవలెను. వీరలు స్వాతంత్ర్యమునకై ఆత్మార్పణ గావించినవారిని, చేసిన త్యాగములవల్ల స్వాతంత్ర్యమును సిద్ధించినది గనుక ఆనాడు వారిజ్ఞాపకార్థం విజయస్తూపములను నిర్మించుటకు ప్రయత్నములు జరుగవలెను. స్వాతంత్ర్యమునకై జైలుపాలకు వెళ్లినవారిని, యింకా అనేక విధములైన కష్టములను పొందినవారిని గౌరవించవలెను. ఈశుభసమయమున సంఘర్షణ లేమి యుండుగాక."

బెజవాడలో విపుల సన్నాహాలు

బెజవాడ, ఆగస్టు 6: భవిష్యదాంధ్ర రాష్ట్ర రాజధాని కోనున్న ఈ నగరానికి సముచితమైన రీతిని ఇక్కడ స్వాతంత్ర్యోత్సవాలు జరపడానికి విపులసన్నాహాలు చేస్తున్నారు. ఉత్సవ నిర్వహణకు, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు, అధికార, అనధికార ప్రభ్రముఖులతో బృహత్సంఘం ఏర్పాటుచేశారు. ఈ చంఘానికి ఆధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు. ఉపాధ్యక్షులు, జనాబ్ మహబూబ్ అలీబేగ్, సబ్‌కలెక్టరు శ్రీ ఆర్. సి. తోషిగార్లు ఉపాధ్యక్షులు, శ్రీ వేట బాపయ్య, మునిసిపల్ కమిషనరు శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరిగార్లు కార్యదర్శులు, శ్రీ పిడికిటి రామకోటయ్య గారు కోశాధికారి.

నగరం యావత్తూ, కృష్ణానదిపంటెశ, కనకదుర్గ కొండా దీపకాంతులతో అలంకరించబోతున్నారు. ప్రధాన రాజమార్గములం డా ఒకగొప్ప ఊరేగింపు జరుగును. ఈ ఊరేగింపు పి, డబ్లియం. డి. మైదానమువద్ద ఆగిపోవును. అచ్చట సాయంత్రము బహిరంగ సభ జరుగును. రాత్రిబాణాసంచా కాల్చెదరు. విజయస్తంభమునకు పుష్పాలంకరణ మొనరింపబడును. ఇంకను ప్రభుత్వ భవనము లన్నిటిపైను, ప్రయివేటుసంస్థలపైనను జాతీయపతాకలను ప్రతిష్ఠించెదరు. ఆనాటి కార్యక్రమము [illegible] ఫిల్మ్‌తీయేటర్లు యేర్పాట్లు గూడ జరుగుచున్నవి.

స్వతంత్ర్యారత ప్రభుత్వ పదవులు

ఆంధ్రులపై కాంగ్రెస్ హైకమాండ్ 'శీతకన్ను'

బొంబాయి ఆంధ్రులలో సంచలనం

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, ఆగస్టు 4 : స్వతంత్రభారతమున నూతన గవర్నర్లకు, కేంద్రప్రభుత్వ మంత్రులకేర్పడ్డ ప్రకటనల స్థానిక ఆంధ్ర సంఘమున, కన్నడసంఘమున తీవ్రచలనము కలిగించినది. గవర్నర్లలోగాని, మంత్రివర్గమునగాని ఒక్క ఆంధ్రునికిగాని కన్నడిగ్రూపుకుగాని స్థానము లేకపోయి నందులకు విచారమూనిలిగినది.

